



మానేరు **జనత** ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ప్రోత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



19.3.2026 గురువారం Thursday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 329 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

## తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం

- చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం
- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సీఎం సమాధానం



**జనతా న్యూస్, హైదరాబాద్ :** గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు

మిగతా 2 లో

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

2



## మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

### డీపీఆర్ లేదు.. ప్రణాళిక లేకుండా ఎలా

- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కేటీఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ వాకౌట్

వివరాలు 3 లో



మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

## మక్కలు మార్కెట్లోకి వచ్చిన కొనుగోళ్లు ఏవీ..?

- రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్
- ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం
- గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్

03



## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

### రాజ్యసభ ఓ ఓపెన్ యూనివర్సిటీ

- సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం
- రిటైర్ అవుతున్న సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ
- మాతో ప్రేమాయణం.. మోడీతో అనుబంధం
- దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు

వివరాలు 4 లో

రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు.

## హర్మూజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య

- 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం
- అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్



.. వివరాలు4లో

## ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

నాలుగు అంతస్థుల భవనం అగ్నికి ఆహుతి



.. వివరాలు4లో



## రాష్ట్రం సిగలో మరో మణిహారం

### 2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

- రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట
- నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్
- 22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం

2

రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.

# ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

**తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు**

**హైదరాబాద్,మార్చి18 :** తెలుగు ప్రజలను ప్రముఖులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉభయ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు. కొత్త సంవత్సరంలో అంతా శుభం జరగాలని ఆకాంక్షించారు. గవర్నర్లు అబ్దుల్ నజీర్, శుక్లా, సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, విపక్ష నేతలు కెసిఆర్, జగన్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ కూడా తెలుగు ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటినుంచిశ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. గత సంవత్సరం ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని సీఎం గుర్తు చేశారు. ఈ ఏడాదిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం అన్నారు.

# తెలంగాణ సిఎస్ పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్,మార్చి18 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పదవీ కాలం పొడిగింపుపై గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన సర్వీసును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ఉత్తర్వులు అందాయి. తాజా పొడిగింపుతో రామకృష్ణారావు జూన్ నెలాఖరు వరకు తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. వాస్తవానికి రామకృష్ణారావు గతేడాది ఆగస్టు 31నే పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే.. రాష్ట్రంలో పాలనాపరమైన అవసరాలు, కీలక ప్రాజెక్టుల అమలు దృష్ట్యా ఆయన సేవలు మరికొంత కాలం అవసరమని భావించిన ప్రభుత్వం, గతంలోనే ఏడు నెలల పొడిగింపు కోరింది. ఆ గడువు ఈ ఏడాది మార్చి 31తో ముగియనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కేంద్రానికి విన్నవించగా, సానుకూల స్పందన లభించింది.

# యూరియా యాప్‌తో రైతులకు నానా యాతన

**అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల**

**హైదరాబాద్,మార్చి18 :** కాంగ్రెస్ సర్కారు యూరియా యాప్ పేరుతో రైతులను వేధిస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్రంలో 50 శాతం మంది రైతుల దగ్గర స్మార్ట్‌ఫోన్‌లు లేవని, ఇక స్మార్ట్ ఫోన్‌లు ఉన్న 50 శాతం మందిలో కూడా 50 శాతం మందికి యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలియదని అన్నారు. ఇలా మొత్తంగా 75 శాతం మంది రైతులు యూరియా యాప్‌తో ఇబ్బందులు పడుతున్నారని వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. వారంతా మీ సేవా కేంద్రాలకు పోయి యూరియా బుక్ చేయించుకోవాల్సి వస్తున్నదని తెలిపారు. ఆ తర్వాత మరో రోజు వెళ్లి యూరియా తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా రెండు రోజులు సమయం రైతుకు వృథా అవుతున్నదని చెప్పారు. ఇక ఒక దఫాలో 5 బస్తాల కంటే ఎక్కువ యూరియా ఇవ్వడంలేదని స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. దాంతో మూడు నాలుగు ఎకరాల్లో మక్క పంట వేసిన రైతు మూడు దఫాల్లో రెండేసి రోజుల చొప్పున మొత్తం ఆరు రోజులు యూరియా కోసం తిరగాల్సి వస్తున్నదని చెప్పారు. మండలానికి ఒక్క కేంద్రంలో మాత్రమే యూరియా ఇస్తుండటంతో చాలా గ్రామాల రైతులు ఎక్కువ దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు. కాబట్టి మండలానికి ఒక్కచోట మాత్రమే కాకుండా ఎక్కువచోట్ల యూరియా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. దఫాకు 5 బస్తాల పరిమితిని ఎత్తేసి, రైతు వేసిన పంటకు ఎంత యూరియా అవసరమో అంతా ఒకేసారి ఇవ్వాలన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు సంస్థ షాక్

**ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ రద్దు**

**హైదరాబాద్,మార్చి 18 :** ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిగ్ షాక్ ఇచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి.. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీఎస్‌ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. గతంలో ఈ స్కామ్ ద్వారా కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేవారు.

# అక్కను హత్య చేసిన తమ్ముడు

**పోలీస్ విచారణలో నేరం అంగీకారం**

**హైదరాబాద్,మార్చి18 :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలో దారుణం చోటుచేసుకుంది. అక్క ప్రవర్తన సరిగా లేదనే కోపంతో ఆమెను తమ్ముడు హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని ముక్కలు చేసి చెరువులో పడేశాడు. కొన్నాళ్ల క్రితం భర్త చనిపోవడంతో ఆమె ఒంటరిగా ఉంటోంది. ఆ తర్వాత ఆమె ప్రవర్తనలో మార్పును తమ్ముడు పప్పు రామ్ గమనించాడు. తీరు మార్చుకోవాలని చెప్పినా.. వినిపించుకోకపోవడంతో ఆమెను హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని రెండు ముక్కలుగా చేసి మజీద్‌పూర్ చెరువులో పడేశాడు. గత నెల 28న ఆమె బాటసింగారంలోని కిరాణ దుకాణానికి వెళ్లి కనిపించకుండా పోయినట్లు పోలీస్ స్టేషన్‌లో తమ్ముడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి తమదైన శైలిలో దర్యాప్తు చేపట్టడంతో హత్య వ్యవహారం బయటపడింది.

# రాజాసింగ్‌కు మరోమారు బెదరింపు లేఖ

**చంపేస్తామని బెదరింపులు**

**హైదరాబాద్,మార్చి18 :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపు లేఖ రావడం భాగ్యనగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. గతంలో కూడా ఆయనకు పలుమార్లు అంతర్జాతీయ నంబర్ల నుంచి, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈసారి ఈనెల 27 స్పష్టంగా పేర్కొంటూ లేఖ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 27వ తేదీలోగా రాజాసింగ్‌ను చంపేస్తామంటూ ఆగంతకులు ఆ లేఖలో హెచ్చరించినట్లు సమాచారం. ఇటీవల ఆయన చేసిన ప్రసంగాలతోనే ఈ బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజాసింగ్ చుట్టూ భారీ భద్రత ఉన్నప్పటికీ, ఇలాంటి లేఖలు రావడం ఆయన అనుచరుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ లేఖ అందిన వెంటనే రాజాసింగ్ కార్యాలయ ప్రతినిధులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ లేఖ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పంపారు? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్ నివాసం, ఆయన వెళ్లే ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసే అవకాశం ఉంది.

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

మొదటి పేజీ తరువాయి

తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి



అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసన సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ. 1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీలో కేసీఆర్ తన విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసుకున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ- ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసింహారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసింహారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని చెప్పుకొచ్చారు. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించిన ఒక పాలసీ డాక్యుమెంట్‌ను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా..? చూశారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మనం భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించకపోతే తర్వాత తరాలు మనల్ని క్షమించవని హితవు పలికారు. ఇది నవశకానికి నాంది పలుకాల్సిన సమయమని నొక్కిచెప్పారు.

అధికారం కోల్పోయామనే దు:ఖమే తప్ప ప్రభుత్వానికి సహకరించాలనే ఆలోచన ప్రధాన ప్రతిపక్షానికి లేదుని ఆగ్రహించారు. అందుకే ఎవరు అడ్డుపడ్డా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అన్ని రంగాల మేధావులతో సమన్వయం చేసుకుని తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించుకున్నామని వివరించారు. తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

**నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్**

**2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు... ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ,మార్చి18 :** మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# రాష్ట్రం సిగలో మరో మణిహారం




**2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం**

**రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట**

**నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**

**వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్**

**22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం**

**హైదరాబాద్,మార్చి18 :** రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి.

బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు, అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు.

అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుంది. రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజజప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్ధతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

**డీపీఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా**

**మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం**

**పేదల ఇళ్లు కూల్చివేత దారుణం**

**బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత**

**అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కేటీఆర్**

**ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ వాకౌట్**



**హైదరాబాద్,మార్చి18 :** మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని తెలిపారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారు అనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ÷వ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్లు చేయకుండా, బాధితులతో ప్రజల మధ్యే ప్రజెంటేషన్ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్

పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ హాజరుకాలేదని స్పష్టం చేశారు. మూసీ నదిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ ప్రజల పేరుతో భారీ ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేయాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అస్పష్టతకు నిదర్శనమని విమర్శించారు. మొదట 1,400 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి, ప్రస్తుతం 10,000 ఇళ్లకు పైగా నోటీసులు ఇవ్వడం ఎలా జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో సొంత జిల్లాలోనే ఇళ్లు కూల్చివేస్తున్నా ఉప ముఖ్యమంత్రికి కనీస సమాచారం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, సరైన ప్రణాళిక లేదని, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ కూడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ తయారీని 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి అప్పగించారని, ఈ కంపెనీని సింగపూర్, పాకిస్తాన్, భారతదేశంలోని అనేక సంస్థలు బ్యాన్ చేశాయని తెలిపారు. గతంలో ఇదే అసెంబ్లీలో డీపీఆర్ తయారీకి కనీసం 18 నెలలు పడుతుందని చెప్పి, ఇప్పుడు కేవలం రెండు నెలల్లో డీపీఆర్ సిద్ధమైందని చెబుతుండటం అనుమానాస్పదమని అన్నారు. రెండు నెలల్లో అద్భుతంగా డీపీఆర్ తయారు చేసి ఉంటే, దాన్ని ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి శ్రీధర్ బాబు సభలో చెప్పారని, కానీ బ్యాంక్ అధికారులను సంప్రదించగా జనవరి 23 నాటికి ఎలాంటి డీపీఆర్ తమకు అందలేదని, కాబట్టి రుణంపై ఎలాంటి అంగీకారం లేదని స్పష్టం చేశారని తెలిపారు. మార్చి 11న కూడా అదే విషయాన్ని ఏడీబీ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ప్రభుత్వం తన సమాచారాన్ని సరిదిద్దుకోవాలి లేదా కావాలనే ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నదా అనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

**మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆర్ఎస్**

**రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డ భట్టి**

**డిపిఆర్ సిద్ధం చేశామన్న మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్,మార్చి18 :** తెలంగాణ అసెంబ్లీ వేదికగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలోని పేదల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం రాజకీయ లబ్ది కోసం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. మూసీ నిర్వాసితుల పునరావాసంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బాధితులకు అదే ప్రాంతంలో అత్యాధునిక అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కానీ నిర్వాసితులు మురికి కూపంలోనే మగ్గిపోవాలని బీఆర్ఎస్ కోరుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కేవలం నదిని శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చేలా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మొదటి దశ డీపీఆర్ తయారైందని చెప్పారు. అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7000 కోట్లుగా చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశముందన్నారు. తుది ఎన్యుమరేషన్ కొనసాగుతోందని చెప్పారు. బఫర్ జోన్‌లో ఉన్నవారికి టీడీఆర్ ఇస్తామని.. 2013 చట్టం ప్రకారం అవసరమైన భూసేకరణ, సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడతామని మంత్రి వివరించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం సంతృప్తిగా లేదన్నారు. 'డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని జనవరిలో చెప్పారు. పాకిస్థాన్‌లో నిషేధించిన కంపెనీకి అవకాశం ఇచ్చారు. డీపీఆర్‌ను సభ ముందు పెట్టాలి. రుణానికి ఏడీబీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు గతంలో సభలో మంత్రి తెలిపారు. కానీ.. డీపీఆర్ ఇవ్వలేదని.. రుణం మంజూరు చేయలేదని ఏడీబీ స్పష్టం చేసింది. సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారా రూ.16వేల కోట్లతో అయ్యే ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రూ.లక్షన్నర కోట్లు అని చెప్పారు. మొదటి దశ రూ.7వేల కోట్లు అంటున్నారు.. ఇంకా ఎన్ని దశలు ఉంటాయి? ఎన్ని నివాసాలు కూలుస్తారు? మంత్రి 1,435 నిర్మాణాలు అన్నారు.. గెజిట్‌లో 10వేల నిర్మాణాలు అని పేర్కొన్నారు. వీటిలో ఏది కరెక్ట్?. మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. అందులో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం.'అని కేటీఆర్ ప్రశ్నించారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. మూసీ ప్రాజెక్టుపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కేటీఆర్ తెలిపారు. 'ప్రభుత్వం దగ్గర నిధులు లేవు.. ప్రణాళికలు లేవు. ఏడీబీ రుణం ఇవ్వలేదు. రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి మేం వ్యతిరేకం. ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు.

# మక్కలు మార్కెట్లోకి వచ్చిన కొనుగోళ్లు ఏవీ..?

**రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్**

**ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం**

**గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన**

**వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్**



**హైదరాబాద్,మార్చి18 :** రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నినాదాలు చేసిన గులాబీ పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బ్జడెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు వర్షాల కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారని తెలిపారు. 25 శాతం పంట.. దళారుల చేతికి వెళ్లిందని అన్నారు. పంటల బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని... వెంటనే ఇవ్వాలన్నారు. రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ సర్కార్ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఎమ్మెల్యేల నుంచి మక్కలు, కందులు లాక్కున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీశ్‌రావు చేతికి గాయమైంది. గాయం కావడంతో హరీశ్‌రావు చేతి నుంచి రక్తం కూడా వచ్చింది. మరోవైపు అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి చేతిలో నుంచి చీఫ్ మార్షల్ కరుణాకర్ మక్కలు లాక్కొని కిందపడబోశారు. మార్షల్స్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు.

# బడ్జెట్‌లో బిసిలకు 50శాతం కేటాయింపు

**ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి.. అసెంబ్లీలో మాజీమంత్రి తలసాని**

**హైదరాబాద్,మార్చి18 :** జనాభా లో 50 శాతం ఉన్న బీసీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్‌లు అయిపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం క్రింద అర్హులైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్దత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్దత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీ సమస్యల పై కాంగ్రెస్ పార్టీలోని బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

# గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు చెప్పిస్తారా

**మండిపడ్డ బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**హైదరాబాద్,మార్చి18 :** రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు చెప్పించిందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం హామీల ఎగవేత డిక్లరేషన్‌గా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకుంది తప్పితే.. అభివృద్ధికి సంబంధించిన దిశా దశ లేదని ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.'అప్పుల కుప్పలా రాష్ట్రం ఉంటే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని భ్రమలు కల్పిస్తున్నారు. ఇది ఎట్లా సాధ్యమో చెప్పాలి. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు 5 శాతం పడిపోయాయి. ఆర్థిక క్రమక్షణ లేని.. అప్పుల జాతర రాష్ట్రంలో నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి పాలన రైతుల పట్ల యమపాశంగా మారింది. ఉత్తర తెలంగాణలో జరిగిన పంట నష్టానికి పరిహారం ఇంత వరకూ ఇవ్వలేదు. రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు' అని అన్నారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
గురువారం 19 మార్చి 2026




# హర్మ్యూజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య

## 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం

### అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్

**వాషఙంగ్టన్,మార్చి18 :** హోర్ముజ్ జలసంధిని మళ్లీ ప్రారంభించేందుకు అమెరికా సైన్యం భారీ సైనిక చర్యకు దిగింది. ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న కఠిన రక్షణ గల మిస్సైల్ స్థావరాలపై 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రే టర్ బాంబులను వరుసగా ప్రయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లో ఉన్న యాంటీ షిప్ క్రూజ్ మిస్సైళ్లు హోర్ముజ్ మార్గంలో ప్రయాణించే అంతర్జాతీయ నౌకలకు పెద్ద ముప్పుగా మా రినట్లు తెలిపింది. ఈ దాడులతో ఆ ముప్పును నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. అమెరికా ఇజ్రాయెల్ యుద్ధా నికి ప్రతిగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూ సివేయడంతో ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ప్రభావితమైంది. అనేక దేశాలకు చెందిన చమురు నౌకలు అక్కడే నిలి చిపోవడంతో సముద్ర రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ పరిణామాల మధ్య హోర్ముజ్ భద్రత కోసం సహకరించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్ర దేశాలను కోరినా పెద్దగా స్పందన రాలేదు. నాటో దేశాలు కూడా సైనిక సహాయం విషయంలో వెనుకంజ వేశాయి. 'మేము ఎంతోసహాయం చేసినప్పటికీ మాకు మద్దతు రావడం లేదు' అంటూ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. దీంతో ఈ దాడికి

దిగినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. అణు ఆయుధాల అభివృద్ధి దిశగా తాము సాగుతున్నామన్న అమెరికా ఆరోపణల ను ఇరాన్ ఖండించింది. తమ అణు కార్యక్రమం పూర్తిగా శాంతియుత అవసరాలకే పరిమితమ ని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ నెలలుగా ఒత్తిడి తీసుకువస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ యుద్ధని ర్ణయాన్ని ముందుకు నెట్టినట్లు అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. బంకర్ బస్టర్ గా పిలిచే ఈ డీప్ పెనెట్రేటర్ బాంబులు భూమిలో లోతుగా దాగి ఉన్న లేదా బలమైన కాంక్రీట్ నిర్మాణాల్లో ఉన్న లక్ష్యాలను ఛేదించి పేలేలా రూపొందించారు. ఒక్కో బాంబు ధర లక్షల డాలర్ల వరకు ఉంటుందని అంచనా. గతంలో అమెరికా మరింత భారీ 30 వేల పౌండ్ల బాంబులను కూడా వినియోగించినప్పటికీ, ప్రస్తుత దాడిలో ఉ పయోగించినవి. కీలక లక్ష్యాలను కచ్చితంగా ధ్వంసం చేసే విధంగా ప్రయోగించినట్లు సమాచారం.

# ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

### నాలుగు అంతస్థుల భవనం అగ్నికి ఆహుతి

**న్యూఢిల్లీ,మార్చి18 :** ఢిల్లీలోని పాలెంలో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. రామ్ చౌక్ మార్కెట్‌లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్‌ఎ÷–లోర్‌లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స్ షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్‌లోని టాప్ రెండు ఫ్లోర్లలో ఆ ఇంటి యజమానులు ఉంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమాల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉన్నారు. అనిల్, సచిన్‌తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్‌ను రాజేంద్ర కశ్యప్‌గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్‌లోని రెండో, మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ÷ర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక్ బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

# దమ్ముంటే ఎన్‌కౌంటర్ చేయండి

## పోలీసులకు సవాల్..ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ హతం

### బీహార్ చంపారణ్‌లో ఘటన

**పాట్నా,మార్చి18 :** తనను ఎన్‌కౌంటర్ చేసేందుకు ప్లేసు, టైం చెప్పాలంటూ ఒక గ్యాంగ్‌స్టర్ పోలీసులకు సవాల్ విసిరాడు. తర్వాత పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఈ ఘటన బిహార్‌లోని చంపారణ్ జిల్లా మోతిహారి పట్టణ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రాంతంలో కుందన్ ఠాకూర్ కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్ అనేక నేరాలకు పాల్పడ్డాడు. దీంతో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. కొంతకాలంగా ఠాకూర్, అతడి గ్యాంగ్ అజ్ఞాతంలో ఉన్నారు. ఇటీవల ఠాకూర్ పోలీసులకు సవాల్ విసిరాడు. వారిని హెచ్చరిస్తూ ఆడియో సందేశాలు పంపాడు. ముఖ్యంగా చకియా పోలీస్ స్టేషన్ ఆఫీసర్‌కు నేరుగా హెచ్చరికలు జారీ చేశాడు. తనను పట్టుకునేందుకు ఎంత మంది పోలీసులు వచ్చినా వారి అంతుచూస్తానని, దమ్ముంటే ప్లేస్, టైం చెప్పాలంటూ సవాల్ విసిరాడు. తనను ఎన్‌కౌంటర్ చేయాలనుకుంటే ఎందరో పోలీసుల ప్రాణాలు పోతాయని హెచ్చరించాడు. పోలీసులు తన కుటుంబాన్ని వేధిస్తున్నారని, వాటిని ఆపకుంటే తాను కూడా పోలీసుల కుటుంబాల అంతు చూస్తానని వార్నింగ్ ఇచ్చాడు. తాను పారిపోవడం లేదని, ఎన్‌కౌంటర్‌లో ఎంతమంది పోలీసులైనా ఎదుర్కొంటానన్నాడు. ఇది హెచ్చరిక కాదని, సలహా మాత్రమే అని చెప్పుకొచ్చాడు. అయితే, అప్పటికే అతడి కదలికలపై నిఘా పెట్టిన పోలీసులకు తగిన సమాచారం అందింది. ఠాకూర్, అతడి అనుచరులు ఉన్న ప్రదేశం గురించి సమాచారం అందుకున్న ప్రత్యేక బృందం ఆ ప్రదేశాన్ని చుట్టుముట్టింది. ఈ క్రమంలో ఠాకూర్ గ్యాంగ్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. దీంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఇరుపక్షాల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక ఎస్టీఎఫ్ జవాన్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయాడు. తమ సహచరుడు మరణించినప్పటికీ పోలీసులు ఠాకూర్ అండ్ గ్యాంగ్‌కు వ్యతిరేకంగా కాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో కుందన్ ఠాకూర్‌తోపాటు మరో ఇద్దరు క్రిమినల్స్ కూడా హతమయ్యారు.

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

**రాజ్యసభ ఓ ఓపెన్ యూనివర్సిటీ**

**సీనియర్ సభ్యుల సేవలు**

**ఇతరులకు ఆదర్శం**

**రిటైర్ అవుతున్న రాజ్యసభ**

**సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ**

**మాతో ప్రేమాయణం..**

**మోడీతో అనుబంధం**

**దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు**



**న్యూఢిల్లీ,మార్చి18 :** రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ ప్రక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరంమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది.

ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

# కేంద్రమంత్రి గడ్కరీతో రాహుల్, ప్రియాంకల భేటీ

### బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ సమస్యలపై చర్చ



**న్యూఢిల్లీ,మార్చి18 :** కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా బుధవారంనాడు పార్లమెంటు హౌస్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలుసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీనికి ముందు, స్మాల్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రతినిధి బృందం సభ్యులు రాహుల్ గాంధీ కలుసుకున్నారు. సవరించిన నిబంధనల వల్ల ధరలు, లైసెన్సులు పొందడంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన రెగ్యులేటరీ ప్రమాణాలు, హెచ్చు ఫీజుల వల్ల తాము వ్యాపారాలను మానుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇందువల్ల తామ జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని వివరించారు.గడ్కరితో సమావేశానంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ, లైసెన్స్ ప్రక్రియ ఖరీదైన వ్యవహారంగా మారడం, కాలహరణం జరుగుతుండటం వంటివి చోటుచేసుకుంటున్నాయని, ఈ విషయాన్ని గడ్కరి దృష్టికి తెచ్చామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని గడ్కరి హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# పాన్‌తో ఆధార్ లింక్

## మార్చి 31 వరకు గడువు




**న్యూఢిల్లీ,మార్చి18 :** కొత్త పాన్ కార్డు పొందాలనుకుంటే దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు కాపీని జత చేస్తే సరిపోతుంది. అయితే రాబోయే ఆర్థిక సంవత్సరం నుంచి అలా కుదరదు. ఏప్రిల్ 1వ తేదీ తర్వాత కొత్త పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డుతో పాటు అదనపు డాక్యుమెంట్లను కూడా జత చేయాల్సి ఉంటుంది. కేవలం ఆధార్‌తోనే పాన్ పొందాలనుకుంటే మాత్రం మార్చి 31వ తేదీయే తుది గడువు అని కేంద్రానికి చెందిన కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి పాన్ కార్డు అత్యంత కీలకమనే సంగతి తెలిసిందే. ఇప్పటివరకు నూతన పాన్ కార్డు కోసం ఆధార్ కార్డు కాపీ ఇస్తే సరిపోయేది. అయితే ఏప్రిల్ 1 నుంచి ఆధార్‌తో పాటు బర్త్ సర్టిఫికెట్, ఓటర్ ఐడీ కార్డు, మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి వాటిల్లో ఏదో ఒకటి జత చేయాల్సి ఉంటుంది. ఎప్రిల్ ఒకటి తర్వాత పాత పాన్ దరఖాస్తు ఫారాలను కూడా అనుమతించేది ఉండదని కామన్ సర్వీస్ సెంటర్ పేర్కొంది. ఏప్రిల్ 1 నుంచి పాన్ దరఖాస్తు ఫారాలు కూడా మారతాయని, కొత్తవి అందుబాటులోకి వస్తాయని కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. అలాగే ఆన్‌లైన్‌లో కొత్త పాన్ కార్డు దరఖాస్తు కోసం వెబ్‌సైట్లను సందర్శించాలని పేర్కొంది.

# మొయినాబాద్ కేసులో కొత్తకోణం

### మూడు రకాల డ్రగ్స్ వాడినట్లు సిట్ గుర్తింపు

**హైదరాబాద్,మార్చి18 :** మొయినాబాద్ ఫార్మ్ హౌస్ డ్రగ్స్ కేస్ లో కొత్త కోణం వెలుగు చూసింది. ఫార్మ్ హౌస్ పార్టీలో నిందితులు మూడు రకాల డ్రగ్స్ వాడినట్లు సిట్ బృందం గుర్తించింది. కోకేన్, ఎండిఎంఏ డ్రగ్స్ వాడినట్లు గుర్తించింది. ముఖ్యంగా నమిత్ శర్మ మూడు రకాలు వాడినట్లు నిర్ధారించారు. పైలట్ రోహిత్ రెడ్డి రెండు రకాల డ్రగ్స్ వాడినట్లు అధికారులు తేల్చారు. ఇక అర్జున్ రెడ్డితో పాటు మిగిలిన నిందితులు ఎండిఎంఏతో పాటు మేతోతిపెన్ వాడినట్లు తెలిపారు. పోలీసులు అధిక కిక్ కోసం రోహిత్ నమిత్ శర్మ కాస్ట్లీ మద్యంతో పాటు డ్రగ్స్ కలిపి తీసుకున్నట్లు గుర్తించారు పోలీసులు. పార్టీకి సిమ్లా నుంచి కౌశిక్ డ్రగ్స్ తీసుకొచ్చినట్లు నిర్ధారించారు అధికారులు. అభిషేక్ నుంచి రెండు రకాల డ్రగ్స్ కొనుగోలు చేశాడు. పైలట్ డ్రైవర్ రోహిత్ ఓఆర్ఆర్ దగ్గర కొనుగోలు చేసినట్లు తేల్చారు.అడ్వకేట్ కౌశిక రవి తాను బిజినెస్ ట్రిప్ కోసం సిమ్లాకి వెళ్ళినప్పుడు అక్కడికి గుర్తు తెలిన వ్యక్తుల దగ్గర నుంచి దాదాపు 15,000 రూపాయలు చెల్లించి తీసుకొని వచ్చినట్లుగా పేర్కొన్నారు. అయితే మిగతా డ్రగ్స్ మిగతా రెండు రకాల డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి అనే విషయం తెలుసుకున్నప్పుడు పైలట్ రోహిత్ డ్రైవర్ అయిన శరత్ ఈ రెండు రకాల డ్రగ్స్ తెచ్చినట్లుగా అధికారులు గుర్తించారు.





# సన్‌రైజర్స్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్

## వైస్ కెప్టెన్‌గా అభిషేక్ శర్మ

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) కీలక ప్రకటన చేసింది. రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం పాట్ కమిన్స్ గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో తొలి కొన్ని మ్యాచ్‌లకు వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఫ్రాంచైజీ ప్రకటించింది. యువ సంచలనం అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. "గాయం నుంచి కోలుకుంటున్నందున పాట్ కమిన్స్ కొన్ని మ్యాచ్‌లకు దూరమవుతాడు. అతను తిరిగి వచ్చే వరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా, అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా ఉంటారు" అని సన్‌రైజర్స్ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసింది. గతేడాది డిసెంబర్ లో వెస్టిండీస్ పర్యటన తర్వాత వెన్ను గాయంతో బాధపడుతున్న కమిన్స్, అప్పటి నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ గాయం కారణంగానే అతను యాషెస్ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లు, 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్ మలి దశలో అతను జట్టుతో చేరే అవకాశం ఉంది. 2025 నుంచి సన్‌రైజర్స్ జట్టులో ఉన్న ఇషాన్ కిషన్, ఇటీవల దేశవాళీ సీజన్‌లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ గెలిచిన జార్ఖండ్ జట్టుకు విజయవంతంగా నాయకత్వం వహించాడు. అయితే, ఐపీఎల్‌లో కెప్టెన్‌గా అతనికి ఇదే తొలిసారి కావడం విశేషం. ఐపీఎల్ 2016 విజేత అయిన సన్‌రైజర్స్ హైదరాబాద్, తమ 2026 సీజన్ ను ఈ నెల 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో జరగనున్న మ్యాచ్‌తో ప్రారంభించనుంది. ఇక, ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజయంలో ఇషాన్, అభిషేక్ ఇద్దరూ కీలక పాత్ర పోషించారు. అయితే, అనుభవంలో 27 ఏళ్ల ఇషాన్ సీనియర్ కావడంతో అతనికి కెప్టెన్సీ దక్కింది. ఇషాన్ ఇప్పటివరకు 119 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడగా, 25 ఏళ్ల అభిషేక్ 77 మ్యాచ్‌లలో ఆడాడు. కమిన్స్ సారథ్యంలో ఎస్ఆర్‌హెచ్ 30 మ్యాచ్‌లు ఆడి 15 విజయాలు సాధించింది. 2024లో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లగా, గత సీజన్‌లో ఆరో స్థానంలో నిలిపాడు.






ఐసీసీ ర్యాంకింగ్స్

## టాప్-5 వన్డే బ్యాటర్లలో కోహ్లి, రోహిత్, శుభ్‌మన్ గిల్

వన్డేలో ప్రపంచ అత్యుత్తమ ఆటగాళ్ల జాబితాను ఐసీసీ ప్రకటించింది. ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో టాప్-5లో ముగ్గురు భారత క్రికెటర్లు ఉన్నారు. ఈ ఫార్మాట్‌లో కివీస్ బ్యాట్స్‌మన్ డారిల్ మిచెల్ అగ్రస్థానంలో ఉన్నాడు. టాప్-5లో ఉన్న ముగ్గురు భారత ఆటగాళ్లలో విరాట్ కోహ్లి (2వ ర్యాంకు), రోహిత్ శర్మ (4వ ర్యాంకు), శుభ్‌మన్ గిల్ (5వ ర్యాంకు)లో ఉన్నారు. బౌలింగ్ విభాగంలో కుల్‌దీప్ యాదవ్ ఎనిమిదో ర్యాంకులో ఉన్నాడు. పాకిస్థాన్‌పై వన్డే సిరీస్‌ను గెలిపించిన బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ బౌలర్ల జాబితాలో తొమ్మిది స్థానాలు ఎగబాకి ఏడో ర్యాంకుకు చేరాడు. భారత బౌలర్ల నుంచి కుల్‌దీప్ ఒక్కడే టాప్-10లో ఉన్నాడు. ఆల్ రౌండర్ల జాబితాలో మిరాజ్ రెండు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకులో నిలిచాడు. టీమిండియా ఆటగాడు అక్షర్ పటేల్ 10వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. జట్లపరంగా టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్ నాలుగో స్థానంలో ఉంది. వన్డే, టీ20ల్లో అగ్రస్థానంలో ఉంది. టీ20 ర్యాంకింగ్ విషయానికి వస్తే బౌలింగ్ విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా ఒక ర్యాంకును మెరుగుపరుచుకొని టాప్-5లోకి వచ్చాడు. మొదటి రెండు స్థానాల్లో రషీద్ ఖాన్ (753 పాయింట్లు), వరుణ్ చక్రవర్తి (740) నిలిచారు. బుమ్రా 702 పాయింట్లతో 5వ స్థానానికి ఎగబాకాడు. భారత ఎడమచేతివాటం బ్యాటర్లు అభిషేక్ శర్మ (875), ఇషాన్ కిషన్ (871) మొదటి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు. తిలక్ వర్మ 742 పాయింట్లతో ఒక ర్యాంకు ఎగబాకి ఆరో స్థానంలో నిలిచాడు. సంజు శాంసన్ ఒక ర్యాంకును మెరుగుపరుచుకుని 21వ స్థానంలోకి వచ్చాడు. ఆల్ రౌండర్ల జాబితాలో జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా, హార్దిక్ పాండ్యా మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు.



## బెంగళూరులో అడుగుపెట్టిన కోహ్లి

### 'కింగ్' రాకతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ!

ఐపీఎల్ 19వ సీజన్ కోసం టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి బెంగళూరు చేరుకున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేసేందుకు నగరానికి విచ్చేశాడు. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీలో టైటిల్‌ను నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఆర్సీబీ బరిలోకి దిగుతోంది. కోహ్లి రాకను తెలియజేస్తూ ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వీడియోను పంచుకుంది. విమానాశ్రయం నుంచి కారులో వస్తున్న కోహ్లి విజువల్స్‌కు కేజీఎఫ్ థీమ్ మ్యూజిక్‌ను జోడించి ఈ వీడియోను రూపొందించారు. ఇందులో ట్రాఫిక్ సిగ్నల్‌పై కోహ్లి జెర్సీ నంబర్ 18 కనిపించడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. "అతను వస్తున్నాడని తెలుసుకోవడానికి మీరు అతన్ని చూడాల్సిన అవసరం లేదు. క్యాలెండర్ చూడండి.. సంకేతాలు కనిపిస్తాయి" అని ఆర్సీబీ క్యాప్షన్ ఇచ్చింది. కోహ్లి రాకతో అభిమానులు సోషల్ మీడియాలో పండగ చేసుకుంటున్నారు. మార్చి 18వ తేదీన జెర్సీ నంబర్ 18 ఉన్న 'కింగ్' తన సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడని కామెంట్లు పెడుతున్నారు. గత సీజన్‌లో ఆర్సీబీ తొలిసారి టైటిల్ గెలవడంలో కోహ్లి కీలక పాత్ర పోషించాడు. 8 అర్ధశతకాలతో 657 పరుగులు చేసి జట్టు విజయంలో పాలుపంచుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికంగా 8,661 పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లి రికార్డుల్లో ఉన్నాడు. కర్ణాటక ప్రభుత్వ అనుమతితో ఆర్సీబీ తమ తొలి మ్యాచ్‌లను సొంతగడ్డ చిన్నస్వామి స్టేడియంలో ఆడనుంది. ఈ నెల 28న జరిగే సీజన్ ఆరంభ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 5న చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్ ఆడనుంది.

## సంజు వల్లే భారత్ ప్రపంచకప్ గెలిచింది: రికీ పాంటింగ్ ప్రశంసలు

టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజయం సాధించడం వెనుక స్టార్ బ్యాటర్ సంజు శాంసన్ కీలక పాత్ర పోషించాడని ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం రికీ పాంటింగ్ ప్రశంసించారు. కీలక సమయంలో అతడిపై జట్టు యాజమాన్యం ఉంచిన నమ్మకమే భారత్‌ను గెలిపించిందని అభిప్రాయపడ్డారు. టీ20 ప్రపంచకప్‌లో వరుసగా రెండోసారి, మొత్తంగా మూడోసారి విజేతగా నిలిచి భారత్ చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. టోర్నీలో అజేయంగా సూపర్ 8కి చేరిన టీమిండియా.. తొలి మ్యాచ్‌లోనే దక్షిణాఫ్రికా చేతిలో ఓటమిపాలైంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కలిసి సంజు శాంసన్‌ను తుది జట్టులోకి తీసుకున్నారు. ఈ అవకాశాన్ని సంజు రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. వరుసగా మూడు హాఫ్ సెంచరీలు బాది 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును సైతం గెలుచుకున్నాడు. ఈ నిర్ణయంపై రికీ పాంటింగ్ స్పందిస్తూ.. 'ఇషాన్ కిషన్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందకు పంపి, సంజు శాంసన్‌తో ఓపెనింగ్ చేయించడం చాలా సాహసోపేతమైన నిర్ణయం. అది అద్భుతమైన ఫలితాలనిచ్చింది. సంజు వల్లే టీమిండియా ప్రపంచకప్ గెలిచింది. ఒక ఆటగాడి భుజంపై చేయి వేసి 'నిన్ను నమ్ముతున్నాం, ఈ పాత్రకు నువ్వే సరైన వ్యక్తి' అని భరోసా ఇస్తే అద్భుతాలు చేస్తారు. టీమిండియా యాజమాన్యం సరిగ్గా అదే చేసింది' అని కొనియాడారు. కేవలం టీ20ల్లోనే కాకుండా వన్డేల్లో, ముఖ్యంగా ఐసీసీ ఈవెంట్లలో భారత్ అద్భుతంగా ఆడుతోందని పాంటింగ్ పేర్కొన్నాడు.



## పాక్‌కు ఆఫ్ఘన్ క్రికెటర్ హెచ్చరిక.. భారత్ సాయం చేయాలని విజ్ఞప్తి

ఆఫ్ఘనిస్థాన్ స్పిన్నర్, ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించనున్న అల్లా గజన్ఫర్.. కాబూల్‌లో జరిగిన వైమానిక దాడిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఆయన, చరిత్ర పునరావృతమైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించాడు. ఈ కష్టకాలంలో భారత్‌తో పాటు అంతర్జాతీయ సమాజం తమకు అండగా నిలవాలని కోరాడు. కాబూల్‌లోని 2,000 పడకల డ్రగ్ రిహాబిలిటేషన్ సెంటర్‌పై జరిగిన వైమానిక దాడిలో సుమారు 400 మంది మరణించగా, 250 మంది గాయపడినట్లు ఆఫ్ఘన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడి పాకిస్థాన్ పనేనని ఆఫ్ఘనిస్థాన్ ఆరోపించగా, పాక్ ప్రభుత్వం దీనిని ఖండించింది. ఈ ఘటనపై న్యూస్18తో మాట్లాడుతూ గజన్ఫర్ భావోద్వేగానికి గురయ్యాడు. "ఆ ఆసుపత్రిలో చికిత్స కోసం డబ్బులు కూడా లేని నిరుపేదలు ఆశ్రయం పొందుతున్నారు. అలాంటి వారిని కూడా లక్ష్యంగా చేసుకుని చంపేశారు. దీన్ని ఆఫ్ఘనిస్థాన్ ప్రజలు అంగీకరించరు. ఈ దాడులతో వాళ్లు ఏం నిరూపించుకోవాలనుకుంటున్నారో అర్థం కావట్లేదు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని అన్నాడు. "ఆఫ్ఘనిస్థాన్ చరిత్ర అందరికీ తెలుసు. ఒకవేళ ఆ చరిత్ర పునరావృతమైతే, అది పాకిస్థాన్‌కు చాలా చెడ్డది" అని గజన్ఫర్ హెచ్చరించాడు. భారత్ తమకు అత్యంత సన్నిహిత మిత్రదేశమని, ఈ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశాడు. ఈ వివాదాలు ఎవరికీ మంచివి కావని, ప్రపంచం ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని పేర్కొన్నాడు.




## ఆర్సీబీకి గుండెకాయ విరాట్ కోహ్లినే

### ఏబీ డివిలియర్స్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఫ్రాంచైజీకి భారత బ్యాటింగ్ దిగ్గజం విరాట్ కోహ్లియే మూలస్తంభమని, అతడే జట్టుకు గుండెకాయ వంటివాడని ఆ జట్టు మాజీ సూపర్‌స్టార్ ఏబీ డివిలియర్స్ ప్రశంసించాడు. కేవలం బ్యాటింగ్‌తోనే కాకుండా మైదానంలో అతను కనబరిచే ఉత్సాహం, నాయకత్వ పటిమ జట్టుకు ఎంతో కీలకమని అభిప్రాయపడ్డాడు. గతేడాది ఐపీఎల్ లో తొలిసారిగా ట్రోఫీ గెలిచి చరిత్ర సృష్టించిన ఆర్సీబీ, ఈసారి కూడా టైటిల్ నిలబెట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో డివిలియర్స్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ డివిలియర్స్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "సంవత్సరాలుగా బ్యాట్‌తో అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడమే కాదు, తన ఉనికితో, ఎనర్జీతో జట్టుకు విరాట్ ఇప్పటికీ ప్రాణం పోస్తున్నాడు. జట్టు గెలుపు కోసం మైదానంలోనూ, వెలుపలా అతను పోరాడే తీరు ప్రశంసనీయం. అతని ఉత్సాహం యువ ఆటగాళ్లలో స్ఫూర్తి నింపుతుంది. మనం కచ్చితంగా ట్రోఫీ గెలవగలం అనే నమ్మకాన్ని కలిగిస్తుంది. గతేడాది ఆర్సీబీ విజయంలో ఇదే కీలకపాత్ర పోషించింది" అని డివిలియర్స్ తెలిపాడు. గత సీజన్‌లో ఆర్సీబీ ప్రదర్శనను ఏబీడీ విశ్లేషించాడు. "గతంలో ఆర్సీబీ ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లపైనే ఎక్కువగా ఆధారపడేది. కానీ, గత సీజన్‌లో ఆ పరిస్థితి మారింది. జట్టు మొత్తం సమష్టిగా రాణించింది. కోహ్లి ఓపెనర్‌గా ప్రధాన స్కోరర్లలో ఒకడిగా ఉన్నప్పటికీ, మిగతా ఆటగాళ్లు కూడా బాధ్యత తీసుకున్నారు. ఫైనల్ మ్యాచే ఇందుకు చక్కటి ఉదాహరణ. ఆ మ్యాచ్‌లో కోహ్లి 35 బంతుల్లో 43 పరుగులు చేశాడు. కానీ, రజత్ పాటిదార్, లివింగ్‌స్టోన్, జితేశ్ శర్మ, రొమారియో షెపర్డ్ వంటి వారు వేగంగా ఆడి జట్టు స్కోరును 190 దాటించారు. కృనాల్ పాండ్యా బంతితో రాణించాడు" అని గుర్తుచేశాడు. ఈ సమష్టి కృషే కోహ్లికి అదనపు బలమని డివిలియర్స్ పేర్కొన్నాడు. "జట్టు భారాన్ని ఇకపై తానొక్కడినే మోయాల్సిన అవసరం లేదనే భావన కోహ్లిలో కలిగింది. తన చుట్టూ ట్రోఫీ గెలవాలనే కసి ఉన్న ఫైటర్స్ ఉన్నారని అతను నమ్ముతున్నాడు. అందుకే ఆర్సీబీ ఇప్పుడు చాలా పటిష్ఠంగా ఉంది. దాదాపు పాత జట్టుతోనే బరిలోకి దిగుతుండటంతో ఈ సీజన్‌లోనూ టైటిల్ గెలిచే సత్తా వారికి ఉందని నేను నమ్ముతున్నాను" అని ధీమా వ్యక్తం చేశాడు. కాగా, ఐపీఎల్ 2026 సీజన్‌ను ఆర్సీబీ ఈ నెల 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌తో ప్రారంభించనుంది.

# ఉస్తాద్‌పై పవన్ ఫ్యాన్స్‌లో ఉత్కంఠ

స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ ప్రస్తుతం,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అభిమానుల్లో ఆసక్తి కొనసాగుతోంది. ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయని చెప్పలేం. ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా ప్రేక్షకులకు ఓ మోస్తరుగా అనిపించిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ట్రైలర్‌లోని కొన్ని డైలాగులపై సోషల్ మీడియాలో విమర్శలు, ట్రోల్స్ కూడా వచ్చాయి. 'ఈ సినిమాను కాపాడేది పవనే' అన్న కామెంట్లు కూడా వినిపించాయి. అయితే ఈ విమర్శలను పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్దగా పట్టించుకోవడం లేదు. సోషల్ మీడియాలో హరీష్ శంకర్‌పై వచ్చే నెగటివ్ కామెంట్లకు వారు గట్టిగా కౌంటర్ ఇస్తూ దర్శకుడికి మద్దతుగా నిలుస్తున్నారు. ఉస్తాద్ భగత్ సింగ్' ఒక రీమేక్ అనే ప్రచారం మొదలైన సమయంలో పవన్ ఫ్యాన్స్‌లో కొంత అసంతృప్తి కనిపించింది. అప్పట్లో హరీష్ శంకర్‌పై విమర్శలు కూడా వచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారినట్లు కనిపిస్తోంది. సినిమా విడుదలకు దగ్గరపడుతున్న వేళ అభిమానులు దర్శకుడికి పూర్తి మద్దతు ఇస్తున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కోసం హరీష్ శంకర్ ఎన్నేళ్లుగా ఎదురుచూశాడన్న విషయం కూడా అభిమానులకు తెలిసిందే. సుమారు ఐదేళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ అనుకున్నప్పటికీ వివిధ కారణాలతో ఆలస్యమైంది. మధ్యలో 'మిస్టర్ బచ్చన్' సినిమా కోసం కొంత సమయం వెచ్చించినా, మిగతా కాలం మొత్తం పవన్ సినిమా కోసం వేచి చూశారు. సినిమా ఫలితం ఎలా ఉంటుందన్నది పక్కన పెడితే, పవన్ అభిమానులను దృష్టిలో పెట్టుకుని 'ఉస్తాద్ భగత్ సింగ్'ను తెరకెక్కించాడనే నమ్మకం ఫ్యాన్స్‌లో కనిపిస్తోంది.



# మార్చి 27న పెద్ది టీజర్ విడుదల



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'పెద్ది'. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కావడానికి సిద్ధమవుతోంది. అయితే, ఇంకా షూటింగ్ మాత్రం కంప్లీట్ కాలేదు. రిలీజ్‌కు మరో ఆరు వారాల సమయం మాత్రమే ఉంది. మరి సినిమా అనుకున్న సమయానికి విడుదల అవుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో చిత్రబృందం షూటింగ్ పనుల్లో వేగాన్ని పెంచింది. తాజా సమాచారం ప్రకారం, సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. కేవలం మరో పది రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉందట. ఈ చివరి షెడ్యూల్‌లో కొన్ని కీలకమైన సన్నివేశాలతో పాటు, స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించబోతున్నారు. ఇక్కడితో పెద్ది షూటింగ్ కంప్లీట్ అయిపోయినట్టే. ఇదే స్పీడ్‌లో మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డే గిఫ్ట్‌గా పెద్ది టీజర్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. అక్కడి నుంచి బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్‌తో ప్రమోషన్స్ స్పీడ్ పెంచనున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ అయిన పాటలు సెన్సేషనల్ చార్ట్ బస్టర్ అయ్యాయి. అలాగే.. స్పెషల్ సాంగ్ కోసం రెహమాన్ అదిరిపోయే మాస్ బీట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ పాటలో చరణ్‌తో కలిసి స్టెప్పులు వేయడానికి ఇద్దరు స్టార్ హీరోయిన్లను రంగంలోకి దింపుతున్నాడట బుచ్చిబాబు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# హీరోల ఆలోచనా విధానంపై తాప్సీ విమర్శలు

బాలీవుడ్ 'ఫైర్ బ్రాండ్' తాప్సీ పన్ను తాజాగా ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అగ్ర హీరోల అభద్రతా భావం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తాప్సీ తన తాజా ఇంటర్వ్యూలో హీరోల ఆలోచనా విధానాన్ని ఎండగట్టింది. కథానాయికలకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్లో నటించడానికి చాలా మంది స్టార్ హీరోలు సిద్ధంగా లేరని ఆమె విమర్శించింది. ఈ సందర్భంగా తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని తాప్సీ పంచుకుంది. "ఒక సినిమాలో నేను డబుల్ రోల్ చేస్తున్నప్పుడు, సదరు హీరో ఆ ప్రాజెక్ట్‌ను రిజెక్ట్ చేశాడు. దానికి ఆయన చెప్పిన కారణం ఏంటంటే.. సినిమాలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ నిడివి, ప్రాధాన్యత ఉంటే చివరకు ప్రేక్షకుల సానుభూతి, ప్రశంసలు ఆమెకే దక్కుతాయని ఆయన భయపడ్డాడు. అంతకుముందే ఆ హీరోతో తాను కలిసి పనిచేసినప్పటికీ... కేవలం తన పాత్రకు ప్రాధాన్యత ఎక్కువగా ఉందనే అభద్రతా భావంతో ఆయన వెనక్కి తగ్గడం నన్ను ఆశ్చర్యపరిచింది" అని తాప్సీ వెల్లడించింది. కేవలం సీనియర్ హీరోలే కాదు, ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువ హీరోలు కూడా హీరో పాత్ర నిడివి తక్కువగా ఉంటే అటువంటి సినిమాలకు దూరంగా ఉంటున్నారని ఆమె విమర్శించింది. హీరోయిన్ డామినేట్ చేస్తుందనే భయంతో మంచి కథలను వదులుకోవడం వల్ల చిత్ర పరిశ్రమలో సమానత్వం అనేది ప్రశ్నార్థకంగా మారుతోందని ఆమె అభిప్రాయపడింది. ప్రస్తుతం తాప్సీ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# నాగ్ వందో సినిమాను రా కార్తీక్ మెప్పించేనా



టాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. ఈ సినిమా విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రావడంతో దర్శకుడు రా కార్తిక్ పేరు ఇండస్ట్రీలో ట్రెండింగ్‌గా మారింది. ముఖ్యంగా ఈ సినిమా ఫలితం తర్వాత కింగ్ నాగార్జున అభిమానుల్లో కొంత గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. కారణం ఏమిటంటే, నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలిచే 100వ సినిమాను రా కార్తిక్ తెరకెక్కించనున్నాడు. 'మేడ్ ఇన్ కొరియా' చిత్రంలో భావోద్వేగాలు ఉన్నప్పటికీ కథలోని ఎమోషన్స్‌ను బలంగా చూపించడంలో దర్శకుడు కొంత వెనుకబడ్డారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో రా కార్తిక్ ప్రస్తుతం నాగార్జునతో కలిసి పనిచేస్తుండటం ఆసక్తికరంగా మారింది. నాగార్జున కెరీర్‌లో 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తిక్ ఈ సినిమాకు ఎలాంటి కథను సిద్ధం చేశారోనని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ 'మేడ్ ఇన్ కొరియా'కు వచ్చిన మిక్స్‌డ్ స్పందన తర్వాత అక్కినేని అభిమానుల్లో కొంత అనుమానం మొదలైంది. నాగార్జున వంటి సీనియర్ స్టార్‌కు 100వ సినిమా ఎంతో కీలకం కావడంతో కథ, దర్శకత్వం, నిర్మాణ విలువలు అన్నీ అత్యుత్తమంగా ఉండాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# షోలేను వందరెట్లు మించిన మూవీ

## 'ధురంధర్ 2' పై ఆర్జీవి రివ్యూ



'ధురంధర్ 2' కోసం ఎదురుచూస్తోన్న ప్రేక్షకుల్లో జోష్ పెంచుతూ.. వారి అంచనాలను రెట్టింపు చేసేలా పోస్ట్ పెట్టారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. 'ధురంధర్' మొదటిభాగం వచ్చినప్పటినుంచి వరుస పోస్ట్‌లతో చిత్రబృందంపై ప్రశంసలు కురిపిస్తోన్న ఆయన.. తాజాగా దీని రెండో భాగం చూసినట్లు వెల్లడించారు.'రాత్రి 'ధురంధర్ 2' చూశాను. ఆడియో, విజువల్ అన్నీ కట్టిపడేసేలా ఉన్నాయి. ఇది కచ్చితంగా 'షోలే' సినిమా కంటే వంద రెట్లు అద్భుతంగా ఉంది. బాక్సాఫీస్ వసూళ్లు, సామాజిక ప్రభావం, సినిమాటిక్ గ్రామర్ పరంగా ఈ చిత్రం ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఇది మునుపటి సినిమా ప్రపంచాన్ని పూర్తిగా కనుమరుగు చేస్తుంది. 'మొఘల్-ఎ-ఆజం' వంటి గొప్ప చిత్రాల నుంచి ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నీ 'ధురంధర్ 2' ముందు కేవలం టీవీ సీరియల్స్ లాగే కనిపిస్తాయి. ఇది ఒక సినిమా మాత్రమే కాదు.. అంతుకుమించి. ఒక కొత్త సినిమాటిక్ అనుభూతినిస్తుంది. భారతీయ సినీ పరిశ్రమను ప్రపంచస్థాయికి తీసుకెళ్తుంది అని అన్నారు. దర్శకుడు ఆదిత్యధర్ ప్రతిభను ప్రశంచారు.

# పద్మశాలి ఉగాది పురస్కారాల పోస్టర్ ఆవిష్కరణ




కరీంనగర్, మార్చి 18: తెలంగాణ చేనేత ఐక్యవేదిక, పద్మశాలి వ్యాపార నెట్‌వర్క్ సంయుక్తంగా నిర్వహిస్తున్న హ్యాండ్లూమ్ ఎక్స్‌పో--2026, పద్మశాలి ఉగాది పురస్కారాల పోస్టర్‌ను కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరమోహన్ మాట్లాడుతూ ఈ నెల 21, 22 తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో హ్యాండ్లూమ్ ఎక్స్‌పో--2026, పద్మశాలి ఉగాది పురస్కారాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పద్మశాలి ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు, వ్యాపార మరియు సామాజిక రంగాలకు చెందిన ప్రతిభావంతులకు ఉగాది పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పోలో చేనేత వస్త్ర ప్రదర్శనతో పాటు వివిధ రకాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ఆటపాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించేందుకు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల స్టాళ్ల కోసం ఆసక్తి గల వారు కమిటీని సంప్రదించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి చేనేత ఐక్యవేదిక సభ్యులు చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మేయర్‌తో పాటు నూతనంగా ఎన్నికైన పద్మశాలి కార్పొరేటర్లను శాలువాతో సన్మానించారు.ల ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలిగేటి శ్రీనివాస్, కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవితా చంద్రశేఖర్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, మాసం గణేష్, బండ రమణ, సోమిడి వేణు, కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం కోశాధికారి గజవెల్లి కనకయ్య, పోపా ఉపాధ్యక్షులు పిస్క లక్ష్మీనారాయణ, గాజుల భగవాన్, భీమనాథని శారద, సిరిసిల్ల సురేష్, ఆడపు మునిధర్, కొక్కుల గోవర్ధన్, మంచాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్,గూడెం బేగంపేట మీదుగా మండల కేంద్రం బెజ్జంకి వరకు మధ్యాహ్నం 12 గంటలకు వచ్చే బస్సు ట్రిప్పును పునర్దించాలని బుధవారం వీరాపూర్ సర్పంచ్ చిలుముల సతీష్, లక్ష్మీపూర్ ఉపసర్పంచ్ గంగాధర హరీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి లు కరీంనగర్ వన్ డిపో రూట్ ప్లానింగ్ సి.ఐ హిమబిందు కు వినతి పత్రం సమర్పించారు.

## బెజ్జంకి మండల ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక నర్మదా ఫంక్షన్ హాల్ లో మండలంలోని ముస్లిం సోదరులకు మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ తరఫున తహసిల్దార్ కే.శ్రీకాంత్ రెవెన్యూ సిబ్బందితో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యం అని , ప్రతి మతం వారు తమ తమ మత విశ్వాసాలను కొనసాగించే విధంగా మన ప్రభుత్వాలు సహకరిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న, కళ్ళపల్లి సర్పంచ్ బిగుళ్ల మోహన్, వడ్లూరు సర్పంచ్ పులి రమేష్ గౌడ్, బెజ్జంకి ఉపసర్పంచ్ దోమల మహేష్, ముస్లిం సోదరులు మహమ్మద్ సాదిక్, షాబుద్దీన్, నిజాముద్దీన్, సమీర్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## నాయబ్ తహసీల్దార్ స్వరూపారాణికి పదోన్నతి



చిగురుమామిడి, జనత న్యూస్: మండల నాయబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న తాడ స్వరూపారాణి తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆమె జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మండల కార్యాలయంలో తహసీల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ.. స్వరూపారాణి మండలంలో అందించిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఆమె చూపిన చొరవ అభినందనీయమని, నూతన బాధ్యతల్లో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తార దేవి,నాగరాజు, మండల జీపీవోలు, రెవెన్యూ సిబ్బంది రమేశ్ రెడ్డి,రఫీ మహమ్మద్, కొమరయ్య, రాములు,భూమయ్య,శ్రీనివాస్, బాలయ్య,బాల రాజు,వి శ్రీనివాస్, ఆంజనేయులు, రాజబాబు,అనిత భగవాన్ రెడ్డిలు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్లమ్మ చెరువు పనుల్లో వేగం పెంచాలి

### అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఎస్ఈ వెంకటేశ్వర్లు పరిశీలన



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా మార్చాలని పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌తో కలిసి చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా చెరువు కట్ట వెంబడి జరుగుతున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణం, లైటింగ్ పనులు, ఇతర పర్యాటక హంగులను ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ.. పట్టణ వాసుల చిరకాల కోరికైన ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సుందరీకరణ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పనుల్లో జాప్యం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఈయన వెంట నీటి పారుదల శాఖ ఈఈ తిరుపతి, మున్సిపల్ డీఈ మహేష్, ఏఈ పృథ్వీరాజ్ తదితరులు ఉన్నారు.

## ఎల్లమ్మ రోడ్‌లో నిలిచిన కల్వర్ట్ పనులు పూర్తి చేయాలి: బీఆర్ఎస్



హుస్నాబాద్,జనత న్యూస్: పట్టణంలోని ఎల్లమ్మ రోడ్‌లో చేపట్టిన కల్వర్ట్ నిర్మాణ పనులు పదిహేను రోజులుగా పెండింగ్‌లో ఉండటంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పనులను పరిశీలించారు.కల్వర్ట్ కోసం తవ్విన గుంతలో మురికినీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వ్యాపించి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అలాగే హుస్నాబాద్ నుంచి గౌరవెల్లి, రామవరం వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాల్సి వస్తోందని చెప్పారు.రెండు వార్డుల ప్రజలు ప్రతిరోజూ ఉపయోగించే ఈ రహదారిని నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని విమర్శించారు.పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని, కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకురావడం లేదని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న కల్వర్ట్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొజ్జ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంపై ఎంపీకి ఫిర్యాదు

### ప్లాంటేషన్ నిలిపివేయాలని విజ్ఞప్తి

కరీంనగర్, మార్చి 18: రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం నాగిరెడ్డిపల్లెకు చెందిన సోమిరెడ్డి తిరుపతి రెడ్డి తన భూ వివాదంపై న్యాయం చేయాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కోరారు. వంతడ్పుల గ్రామ శివారులోని సర్వే నంబర్ 513/ఆలో ఉన్న సుమారు 2 ఎకరాల భూమి వివాదానికి సంబంధించి జిల్లా కలెక్టర్ 2025 ఆగస్టు 19 మరియు సెప్టెంబర్ 26 తేదీల్లో తహసీల్దార్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఈ అంశంపై తాను పలు మార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు ప్రజావాణి ద్వారా కూడా ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. అంతేకాకుండా వివాదంలో ఉన్న భూమిలో ఇటీవల ప్లాంటేషన్ చేపట్టినట్లు తెలిసిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే ప్లాంటేషన్ పనులను నిలిపివేసి, భూ వివాదాన్ని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఎంపీని వినతిపత్రం ద్వారా అభ్యర్థించారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో పటిష్ట భద్రత: సీపీ గౌష్ ఆలం



కరీంనగర్, మార్చి 18: రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్ నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘాను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 'స్టాటిక్ ఫోర్స్'ను ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచుతున్నామని, పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని చెప్పారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పోలీసు అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రారంభం



కరీంనగర్, మార్చి 18: జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లి, గుండన్నపల్లె గ్రామాల్లో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే చేపట్టారు. ఈ సర్వేలో భాగంగా ముందుగా కుటుంబాల సాధారణ వివరాలు సేకరించి, అనంతరం ఎంపిక చేసిన కుటుంబాలపై ట్యాబ్ ద్వారా మూడు నెలలపాటు ప్రతి నెలా వివరాలను నమోదు చేస్తామని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, వృత్తి, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలీ పనుల వివరాలు, పని చేసిన గంటలు, పొందిన వేతనం వంటి అంశాలను నమోదు చేస్తామని చెప్పారు. మహిళల స్వయం ఉపాధి, ఆదాయ వివరాలను కూడా సర్వేలో భాగంగా నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి ఎంపీడీవో జయశీల, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, ఎండి జాఫర్ హైమద్, గ్రామ సర్పంచులు బోనగాని అశోక్ గౌడ్, కొప్పుల లావణ్య నగేష్, ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, చిలువేరి కిషన్, వార్డ్ సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వస్తువులపై అప్రమత్తంగా ఉండాలి: చైర్‌పర్సన్ ఎస్. శ్రీలత

కరీంనగర్, మార్చి 18: నకిలీ వస్తువుల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్‌పర్సన్ ఎస్. శ్రీలత సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో నాణ్యత, పరిమాణం, ఉత్పత్తి తేదీ, గడువు తేదీ వంటి వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. వస్తు లేదా సేవల్లో లోపాలపై వినియోగదారులు రెండు సంవత్సరాల లోపు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదులను "ఈ జాగృతి పోర్టల్" ద్వారా నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదు సమయంలో రసీదులు, నష్టం వివరాలు, కోరుతున్న నష్టపరిహారం వంటి అంశాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. వినియోగదారుల కమిషన్ నోటీసు పంపిన 30 రోజుల్లో సంబంధిత సంస్థ స్పందించాల్సి ఉంటుందని తెలిపారు. రూ.50 లక్షల లోపు ఫిర్యాదులు జిల్లా కమిషన్ పరిధిలో, రూ.2 కోట్ల లోపు రాష్ట్ర కమిషన్ పరిధిలో పరిష్కరించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ డీఎం రజనీకాంత్, వినియోగదారుల ఫోరం నాయకులు, ఎన్‌జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఈ-నామ్ 2.0 అమలుపై సమీక్ష



కరీంనగర్, మార్చి 18: వ్యవసాయ మార్కెటింగ్‌లో సామర్థ్యం, పారదర్శకత, జవాబుదారితనం పెంపు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-నామ్ 2.0 అమలుపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఈ-నామ్ పథకం కింద 57 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఎంపిక కాగా, కరీంనగర్ జిల్లాలో కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గంగాధర మార్కెట్ కమిటీలు ఎంపికయ్యాయి. ప్రస్తుతం ఈ కమిటీల్లో ఈ-నామ్ 1.0 అమలులో ఉండగా, మెరుగైన ఫీచర్లతో 2.0 వర్షన్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. చొప్పదండి మార్కెట్‌లో దీన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ ఈ-నామ్ 2.0 ద్వారా వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని తెలిపారు. రైతులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు ఒకే డిజిటల్ వేదికపైకి రావడంతో పారదర్శకత, జవాబుదారితనం పెరుగుతాయని చెప్పారు. 2.0 అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, మార్కెటింగ్ శాఖ అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ దశలో బలమైన పునాది అవసరం: అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



కరీంనగర్, మార్చి 18: పిల్లల భవిష్యత్తుకు ప్రీ-ప్రైమరీ దశ ఎంతో కీలకమని, ఆ దశలోనే బలమైన పునాది వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. ఆటపాటల ద్వారా ఆసక్తికరంగా బోధిస్తూ చిన్నారులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కరీంనగర్‌లోని మల్కాపూర్ ప్రీ-ప్రైమరీ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆటపాటలను ఆసక్తిగా గమనించారు. పాఠశాలలో ఉన్న బొమ్మలు, ఆట వస్తువులపై వివరాలు తెలుసుకుని, ఇలాంటి సౌకర్యాలను మరింత పెంచాలని సూచించారు. ఆటల ద్వారా నేర్పిన విద్య పిల్లలకు సులభంగా అర్థమవుతుందని పేర్కొన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల చదువు స్థాయిని పరిశీలించారు. బోధన విధానంపై ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అదనపు కలెక్టర్ ప్రోత్సహించారు.

# ఉగాది పచ్చడి వైశిష్ట్యం

## కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం

**శ్రీశైలం,మార్చి18 :** తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ద పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహాఔషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ ఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ అమ్మోరు వంటి అంటురోగాలను దగ్గరకి



రానివ్వకుండా కాపాడుతుంది మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గు జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్ధకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది.

ఉప్పు ఎండాకాలంలో వచ్చే హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది. బెల్లం- తీపి అనేది సంతోషానికి, ఉప్పు- జీవితంలో ఉత్సాహానికి... వేప పువ్వు- చేదు బాధ తాలూకు అనుభవాలకు, చింతపండు- పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, పచ్చి మామిడి ముక్కల పులుపు- కొత్త సవాళ్లకు.. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్తారు. ఉగాది పచ్చడి ఒక మహాఔషధమని పెద్దలు చెబుతుంటారు. ఈ ఉగాది పచ్చడిని శ్రీరామ నవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తీసుకోవాలి. అలా 9 లేదా15 రోజుల పాటు ఈ ఉగాది పచ్చడి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందంటారు. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు మొదలైన వ్యాధులను దగ్గరకు రానీయదు. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉన్నది. ఇది కఫము, వాతము, పైత్యాలనే మూడు దోషాలను అదుపులో ఉంచుతుంది. మనకు వచ్చే జబ్బుల్లో చాలా వరకూ వీటివల్లే వస్తాయి.. 'శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఆ రోజున (మార్చి 19) పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి, ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతామని పండితులు చెబుతున్నారు.

## ఉగాది పర్వదినం ప్రజల జీవితాల్లో విజయాలను తీసుకురావాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్, మార్చి 18: శ్రీ పరాభవ నామ సంవత్సరం నగర ప్రజలందరి జీవితాల్లో పరాభవాలు దూరమై విజయాలు చేరాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకాంక్షించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కొత్త ఊహలకు ఊపిరినింపుతూ, కొత్త ఆశలను చిగురింపజేస్తూ తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమైందన్నారు. కరీంనగర్ నగర ప్రజలకు, పాలకవర్గ సభ్యులకు, అధికారులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఉగాది పండగను ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సంతోషం, సంబరం, సుఖం, సౌభాగ్యం ప్రజలందరికీ తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలని, తెలంగాణలో కరీంనగర్ నగరపాలక సంస్థ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఉగాది అనే ఆరు రుచుల పండుగను అనురాగం, ఆప్యాయతల మధ్య జరుపుకోవాలని మేయర్ సూచించారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ



కరీంనగర్, మార్చి 18: కరీంనగర్ నగరంలోని రాంనగర్ సప్తగిరి కాలనీలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి, అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, వసతులు సక్రమంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీరు, ఇతర మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.

## కాంగ్రెస్ సర్కార్‌ను ఆడిస్తున్న అధికారులు

### మీడియా చిట్‌చాట్‌లో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,మార్చి18 :** ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి?' అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విరుచుకుపడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను.. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై సభలో మంత్రి పచ్చి అబద్దాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఎస్ఐ భార్య ఆత్మహత్య

**కరీంనగర్,మార్చి18 :** కరీనంగర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కరీంనగర్ టూ టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. విషపూరితమైన గన్నేరు పప్పు తినడంతో తీవ్ర అస్వస్థతకు గురైన దివ్యను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, చంద్రశేఖర్, దివ్య దంపతులకు ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. దివ్య ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## తండ్రీ కూతుళ్లను హత్య చేసిన అల్లుడు

### ఆపై పెట్రోల్ పోసి తగులబెట్టిన దుండగుడు

**హన్మకొండ,మార్చి18 :** హనుమకొండ జిల్లాలో ఘోరం జరిగింది. అనుమానాస్పద రీతిలో తండ్రి, కుమార్తె సజీవదహనమై కనిపించారు. కాజీపేట మండలం కడిపికొండ రాజీవ్ గృహకల్పలో బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మృతులను రాజశేఖర్ (54), రాజశ్రీ (24)గా గుర్తించారు. కాగా, రాజశ్రీకి 2023లో ప్రవీణ్ అనే యువకుడితో వివాహం జరిగింది. వీరికి ఒక పాప, బాబు కూడా ఉన్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగా ప్రవీణ్.. వారిద్దరి ఒంటిపై డీజిల్ పోసి నిప్పు పెట్టినట్లుగా అనుమానిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. ఇక ప్రవీణ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే ప్రవీణ్ ఈ నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com